నమస్తే తెలంగాణ

# మహబూబాబాద్

5 | ఆదివారం 26 మే 2024 | MAHABUBABAD





# నిరుద్యోగుల సమస్యలపై కొట్లాడుతా

మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి, చిత్రంలో దాస్యం, తదితరులు

- విద్యావంతులు, మేధావులు ఆలోచించి ఓటు వేయండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, మే 25 : ప్రతిపక్షం నుంచి ప్రశ్నించే నాయకుడిని మండలికి పంపిస్తే నిరుద్యోగులు, యువత సమస్యలపై కొట్లాడుతానని నల్గొండ-వరంగల్-ఖమ్మం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి అన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే వారెవరో, ప్రభుత్వానికి తొత్తులుగా ఉన్నవారెవరో విద్యావంతులు, మేధావులు గ్రహించి ఓటువేయాలని ఆయన కోరారు. శనివారం హనుమకొండలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో విద్యావంతులు, మేధావులు భవిష్యత్ గురించి ఆలోచించి తీర్పునివ్వాల్సి ఉంటుందన్నారు. జీవో46పై మడమ తిప్పని పోరాటం చేస్తానని, ఇప్పుడే హైకోర్టుకు పిల్‌పై పిటిషన్ వేసి పంపినట్లు చెప్పారు. కాంగ్రెస్ రద్దు చేస్తానని చెప్పి మోసం చేసిందని, అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం పోరాడుతానన్నారు. తెలంగాణ ప్రజలకు మంచి జరగాలంటే మేధావులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పట్టభద్రుల సభ నిర్వహించామని, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, ఇతర శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రతి కార్యకర్త 12 రోజులు క్షేత్రస్థాయిలో పనిచేశారన్నారు. మంచి చేసేవారెవరో? చెడు చేసే వారెవరో గమనించాలని కోరారు. దేశంలో చట్టసభలకు సంబంధించి ఒక సంప్రదాయం ఉందని, గొప్ప గొప్ప మేధావులు వెళ్లారని ఇప్పుడు ద్రోహులు, బ్లాక్ మెయిలర్లు పోటీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఎలాంటి బెదిరింపులు లేకుండా ఉద్యోగులు పనిచేయాలన్నా, ప్రశాంతంగా ఎవరి వ్యాపారాలు వారు చేసుకోవాలన్నా మేధావులు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ప్రజల తరపున ప్రశ్నించే వారెవరో, ప్రభుత్వానికి తొత్తులుగా ఉన్నవారెవరో గ్రహించాలన్నారు. తాను రైతు బిడ్డనేనని అమెరికాలో ఏడేళ్లు పనిచేసి పుట్టినగడ్డ రుణం తీర్చుకునేందుకు సేవ చేయాలని తిరిగివచ్చానని చెప్పారు.

## పెద్దలసభలో ప్రశ్నించే గొంతుక ఉండాలి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్, కేటీఆర్ ఆశీర్వదించి పంపిన ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గ్రాడ్యుయేట్లు, మేధావులు గెలిపించాలి. పెద్దల సభలో కచ్చితంగా ఒక ప్రశ్నించే గొంతుక ఉండాలి. కాంగ్రెస్‌ను ప్రశంసించే వ్యక్తి కాకుండా హక్కుల కోసం కొట్లాడే రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, వరంగల్ లోక్‌సభ అభ్యర్థి మారపెల్లి సుధీర్‌కుమార్, మాజీ చైర్మన్లు సర్దార్ రవీందర్‌సింగ్, వాసుదేవరెడ్డి, మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్వీ నాయకులు జెట్టి రాజేందర్, బైరపాక ప్రశాంత్, కొమురయ్య, పిన్నింటి విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకుడు చాగంటి రమేశ్ పాల్గొన్నారు.

– హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

# ప్రచారానికి తెర



- ఇక పోల్ మేనేజ్‌మెంట్‌పైనే అందరి దృష్టి
- చివరి రోజు సమావేశాల జోరు
- బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి విశేష ఆదరణ
- గెలుపుపై పూర్తి విశ్వాసంతో శ్రేణులు

నల్లగొండ ప్రతినిధి, మే 25(నమస్తే తెలంగాణ) : వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారానికి శనివారం సాయంత్రం తెరపడింది. పోలింగ్ ముగిసే సమయానికి 48గంటల ముందు నుంచే ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదు. దీంతో శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి అన్ని రకాల ప్రచారాలకు బ్రేక్ పడినట్లయింది. అయితే చివరి రోజు కూడా అభ్యర్థులు క్షణం తీరిక లేకుండా ప్రచారంలో మునిగితేలారు. స్థానిక నాయకులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నేతలు ప్రచారం మొదలైనప్పటి నుంచి భాగస్వాములు కాగా రోజురోజుకూ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మద్దతు అంతకంతకూ పెరుగుతూ వచ్చింది. తమ ప్రచారంలో అన్ని వర్గాల నుంచి లభించిన ఆదరణతో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుపై ఆ పార్టీ శ్రేణులు పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

**నేడు పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది**

ఆదివారం ఉదయం నుంచే పోలింగ్ ప్రక్రియ మొదలుకానున్నది. నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాలు ఉండగా జిల్లాకో డిస్ట్రిబ్యూటరీ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇక్కడినుంచి ఆ జిల్లా పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది సామగ్రితో బయల్దేరుతారు. ఆదివారం సాయంత్రానికి తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకుంటారు. పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక రూట్లుగా విభజించి వాహనాలను ఏర్పాటు చేశారు. రాత్రికే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది సోమవారం ఉదయం 6గంటల వరకే సిద్ధంగా ఉండనున్నారు. ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది.

పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను తొలుత అన్ని జిల్లాకేంద్రాల్లోని డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలకు తీసుకొచ్చి అక్కడినుంచి భారీ బందోబస్తు మధ్య నల్లగొండలోని స్ట్రాంగ్ రూమ్స్‌కు తరలించి భద్రపరుస్తారు. వచ్చే నెల 5న ఓట్ల లెక్కిస్తారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన పోలింగ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు యంత్రాంగానికి సూచనలు చేస్తున్నారు. బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య 52కి అనుగుణంగా బ్యాలెట్ బాక్సులను, బ్యాలెట్ పేపర్లను, ఇతర సామగ్రిని ఇప్పటికే ఆయా జిల్లాకేంద్రాలకు చేరవేశారు.



ఐనవోలు : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

## రాకేశ్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

ఐనవోలు/పర్వతగిరి, మే 25 : పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీసే బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఐనవోలు, పర్వతగిరి మండలకేంద్రాల్లో వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో శనివారం ఆయన సమీక్షించారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాజేశ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆయాచోట్ల సమావేశాల్లో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఐనవోలు మండల ఇన్‌చార్జి గుజ్జ గోపాల్‌రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, దేవేందర్, నాయకులు ఎల్లాగౌడ్, కుమార్, అశోక్, అనిల్, చందు, భిక్షపతి, ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, మనోజ్‌కుమార్‌గౌడ్, మాడుగుల రాజు పాల్గొన్నారు.





నిరుద్యోగ పోరాట యోధుడు

ఉద్యోగుల తరపున ప్రశ్నించే గొంతుక

అశోక్ సార్‌ని గెలిపిద్దాం

ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో నిరుద్యోగ ఉద్యమ గొంతుక అశోక్ కుమార్ సార్ సీరియల్ నెం. 18 పై

క్రమ సంఖ్య 18

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని మనవి

వరంగల్ - ఖమ్మం - నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

నమూనా బ్యాలెట్

| క్ర.సం | అభ్యర్థి | పార్టీ | ప్రాధాన్యత సంఖ్య |
|---|---|---|---|
| 1 | | | |
| 2 | | | |
| 3 | | | |
| | | | |
| 18 | అశోక్ కుమార్ పాలకూరి (అశోక్ సార్) | స్వతంత్ర అభ్యర్థి | 1 |
| | | | |
| | | | |
| | | | |



నిరుద్యోగ పట్టభద్రులు - తెలంగాణ రాష్ట్రం

#WeAreFutureReady

KL UNIVERSITY (DEEMED TO BE UNIVERSITY) vijayawada | KLH UNIVERSITY (DEEMED TO BE UNIVERSITY) Hyderabad

NAAC A++ GRADE ACCREDITED BY | RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD | 44 YEARS OF EDUCATIONAL LEADERSHIP 2023 | nirf 28 AMONG ALL UNIVERSITIES

KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION (DEEMED TO BE UNIVERSITY)

INDIA'S NO.1 CHOICE FOR CAREER ORIENTED EDUCATION (PLACEMENTS & HIGHER STUDIES)

4 students of Vijayawada campus & 3 students of Hyderabad Campus are placed with

₹51 LAKH PER ANNUM



4000+ STUDENTS PLACED IN 400+ COMPANIES WITH A PACKAGE OF 12-51 LAKH

SUCCESSFULLY PLACED ALL ELIGIBLE & REGISTERED STUDENTS IN 2023-24 ACADEMIC YEAR

PLACEMENT STATISTICS 2023-24

- 50.57 CTC HIGHEST PAY PACKAGE
- 8.4 LPA AVERAGE PAY PACKAGE
- 1600+ Super Dream & Dream Offers
- 900+ Industries Connected across National & international
- 600+ Pre Final Year Students Placement Offers
- 1200+ Students placed in 2023-24 with CTC above 10 LPA.

Marquee Companies with Salaries around 60 Lakhs | Super Dream Companies with Salaries around 40 Lakhs | Dream Companies with Salaries around 10 Lakhs

128+ Startups | 100+ Accelerators - National & International | 20 crores funding for Startups | 27000 sft Incubation Space | 10000 sft Fab Lab

**Skill Development**

- **32** skill centers and academies on campus
- **8820** job offers from top companies in 2022-23 and 2023-24
- **15755** students attained global certifications.
- INR **60 Lakhs** CTC Highest pay achievedThrough Skill based hiring in 2023

**Research & Development**

- **38,284** Publications.
- **88,181** Citations.
- **932** Published Patents.
- **408** Books and Book Chapters Published.
- **85.6** Crores Funded Projects.
- **26** Young Scientist Awardees.
- **20** Women Scientist Awardees.
- **7 UGC** Research Awardees.
- **15** Granted Patents.
- **36 Research** Centers of Excellence.

**Faculty**

- **12** of our faculty are among the Top **2%** of the World's Top Researchers
- **1400+** Eminent Faculty
- **750+** Doctoral Professors
- **520+** Pursuing Ph.D.
- **360+** Faculty from Across the Globe
- **12+** Years of Average Experience Faculty with Industrial & Teaching Experience
- **20%** Courses taught by Industry experts
- **15:1** Student-to-Faculty Ratio

**Global Connect**

- **92** Global Universities Partnerships
- **36** Country Students
- **362** International Research Supervisors
- **406** Internships Abroad
- **258** International Visiting Faculties Acceptance
- **812** International Students

**Academics**

- Fully Flexible Choice Based Credit System
- Learners' Centric Academic Environment
- Outcome Based Education (OBE)
- Design your own Degree
- Degree with Specialization
- Degree with Honor & Minors
- Option for Change of Branch
- Credits for MOOCs
- Credit Transfer
- Higher Order Teaching Pedagogies
- Blended learning
- Flipped Classroom
- Project based Learning
- Capstone Projects
- Peer Mentoring & Learning
- Lab Taken to Class

**Outreach (Smart Village Program)**

- **112** Adopted Villages
- **323** Gross Root Innovations
- **104** NGO'S Collaborations
- **32** Govt. Dept Collaborations
- **51** Rural Dev. Programs
- **10.12 Crores** Worth of Societal Research

100 CRORES WORTH OF MERIT SCHOLARSHIPS FOR ALL REGISTERED & ELIGIBLE CANDIDATES.

DESIGN YOUR OWN DEGREE
Degree with -Specialization -Minor Program -Double Major
Dual Degree with -Semester abroad programs -Twinning Programs in International Universities (2+2 Or 3+1)

INTERNATIONAL PROGRAM FOR STUDENTS
SEMESTER ABROAD | STUDY TOURS | STUDENT EXCHANGE | INTERNSHIP ABROAD | CUSTOMIZED SUMMER INTERNSHIP

Program we offer: Engineering | Management | Agriculture | Architecture | Law | Commerce | Fine Arts | Pharmacy | Science & Humanities

SCAN TO APPLY

DIRECTOR OF ADMISSIONS: 9490361111 ADMISSIONS OPEN FOR 2024-25

ADMISSIONS HELP DESK : 9550344777 | 7997998378 | 9133925000 | 9133926000 | 9154967918 | 7997998380 | 7997998382 | 7997995708